ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 23-02-2026 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత్ - ఇజ్రాయిల్ తో తన స్నేహాన్ని ఎంతో విలువైనదిగా భావిస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.

2. స్వతంత్ర భారత తొలి భారతీయ గవర్నర్ జనరల్ సి. రాజగోపాలాచారి ఉత్సవం ఈరోజు న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో జరుగుతుంది.

3. గ్రామీణ భారత దేశానికి గ్రామీణ డాక్ సేవక్ లు వెన్నెముక అని కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా అభివర్ణించారు.

4. ఐసిసి పురుషుల టి 20 క్రికెట్ ప్రపంచ కప్‌లో నిన్న రాత్రి అహ్మదాబాద్‌లో జరిగిన సూపర్-8 మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా జట్టు భారత్ పై 76 పరుగుల తేడాతో విజయం సాధించింది.

**PM MODI – NETANYAHU**

భారత్ - ఇజ్రాయిల్ తో తన శాశ్వత స్నేహాన్ని ఎంతో విలువైనదిగా భావిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇది విశ్వాసం , ఆవిష్కరణ, శాంతి, పురోగతి పట్ల ఉమ్మడి నిబద్ధతలపై నిర్మించబడిందని పేర్కొన్నారు. ఇజ్రాయిల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు చేసిన ఒక సామాజిక మాధ్యమ పోస్టుకు ప్రతిస్పందనగా ప్రధానమంత్రి... ఇరు దేశాల మధ్య బలమైన బంధం , ద్వైపాక్షిక సంబంధాలలో వైవిధ్యం పట్ల నెతన్యాహుతో తాను

ఏకీభవిస్తానని తెలిపారు. తన రాబోయే ఇజ్రాయెల్ పర్యటన సందర్భంగా ఇరుపక్షాల మధ్య చర్చల కోసం తాను ఎదురు చూస్తున్నట్లు నరేంద్ర మోదీ తెలిపారు.

NSD

**REV. EVE PM-MEERUT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిన్న ఉత్తరప్రదేశ్‌లో మీరట్ మెట్రో , నమో భారత్ రైలును ప్రారంభించారు. అనంతరం ప్రధాన మంత్రి మీరట్ సౌత్ స్టేషన్ వరకు మెట్రోలో ప్రయాణించి , విద్యార్థులు, ప్రయాణికులతో ముచ్చటించారు. అనంతరం, మీరట్‌లో సుమారు 12 వేల 930 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించి , జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి ప్రధా నమంత్రి మాట్లాడుతూ.. నేడు ప్రారంభించిన ప్రాజెక్టులు వికసిత్ ఉత్తరప్రదేశ్, వికసిత్ భారత్‌కు గొప్ప ఊతాన్నిస్తాయని అన్నారు.

**బైట్ ... PM-VIKSHIT-BHARAT**

2014 కంటే ముందు మెట్రో సేవలు కేవలం 5 నగరాలకే పరిమితమయ్యాయని , ప్రస్తుతం 25కు పైగా నగరాల్లో మెట్రోలు నడుస్తున్నాయని పేర్కొన్నారు. దీనివల్ల మెట్రో నెట్‌వర్క్ లో మన దేశం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద వ్యవస్థగా అవతరించిందని తెలిపారు.

**బైట్ ... PM-ON-METRO-SLOW-MOVING**

ఇండియా AI ఇంపాక్ట్ సమ్మిట్ 2026 లో కాంగ్రెస్ యువజన విభాగం చేపట్టిన నిరసనపై నరేంద్రమోదీ తీవ్ర విమర్శలు చేశారు. ఒకవైపు దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు దేశ ప్రజలు రాత్రింబవళ్లు శ్రమిస్తుంటే , దేశంలోని కొన్ని రాజకీయ పార్టీలు భారత్ సాధిస్తున్న విజయాన్ని జీర్ణించుకోలేకపోతున్నాయని అన్నారు.

**బైట్ ... PM-ON-CONGRESS**

ఈ సందర్భంగా ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ ... ఈ ప్రాజెక్టుల వల్ల రాష్ట్ర ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు.

NSD

**RAJAJI UTSAV**

న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో ఈరోజు రాజాజీ ఉత్సవం జరుగుతుంది. రాష్ట్రపతి భవన ప్రాంగణంలోని బ్రిటిష్ వాస్తు శిల్పి ఎడ్విన్ లూటియెన్స్ విగ్రహం స్థానంలో స్వతంత్ర భారతదేశానికి మొదటి భారతీయ గవర్నర్ జనరల్ అయిన C రాజగోపాలాచారి విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మన్ కీ బాత్ ప్రసంగంలో పేర్కొన్నారు. అధికారాన్ని ఒక పదవిగా కాకుండా సేవా రూపంగా భావించే నాయకులలో C రాజగోపాలాచారి ఒకరని ప్రధానమంత్రి ప్రసంసించారు. స్వాతంత్ర్యానంతరం కూడా బ్రిటిష్ పాలకుల విగ్రహాలను రాష్ట్రపతి భవన్లో ఉంచడానికి అనుమతించడం , మన దేశ గొప్ప నాయకుల విగ్రహాలకు స్థలం నిరాకరించడం దురదృష్టకరమని అన్నారు. వచ్చేనెల ఒకటవ తేదీ వరకు జరిగే ఈ ఉత్సవంలో సి రాజగోపాలాచారి జీవితంపై ఒక ప్రదర్శన కూడా ఉంటుంది.

NSD

**SCINDIA-GDS ANDHRA**

గ్రామీణ భారత దేశానికి గ్రామీణ డాక్ సేవక్ లు వెన్నెముక అని కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా అభివర్ణించారు. దేశంలోని 6.3 లక్షల గ్రామాలలో చివరి మైలువరకు అనుసంధానం చేయడంలో వారి అంకిత భావాన్ని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్, గుంటూరులో నిన్న జరిగిన గ్రామీణ డాగ్ సేవక్ సమ్మేళనంలో మంత్రి ప్రసంగించారు. GDS సిబ్బంది తీవ్రమైన ఎండలు , భారీ వర్షాలు , తుఫానులు, కాశ్మీర్ లాంటి మంచు ప్రదేశాలలో కూడా దేశానికి సేవ చేస్తున్నారని అన్నారు. భరతమాత అత్యంత ప్రకాశవంతమైన రత్నాలలో ఒకటిగా వారిని అభివర్ణించారు.

NSD

**HEALTH- OPRGAN DONATION**

అవయవ దానం, మార్పిడి రంగంలో భారత్ ఒక ముఖ్యమైన మైలురాయిని చేరుకుందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ తెలిపింది. జాతీయ అవయవ , కణజాల మార్పిడి సంస్థ దేశంలోనే అవయవ దానం, కేటాయింపు, మార్పిడిలో అపూర్వమైన పురోగతిని సాధించిందని

పేర్కొంది. దేశంలో 2013లో 5 వేల కన్నా తక్కువగా ఉన్న అవయవ మార్పిడుల సంఖ్య 2025 నాటికి దాదాపుగా 20 వేలకు పెరిగిందన్నా రు. మరణించిన దాతల అవయవాలతో ప్రస్తుతం 18 శాతం మార్పిడులు జరుగుతున్నట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది. నిన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన మన్ కీ బాత్ ప్రసంగంలో అవయవ దానం ప్రాముఖ్యతను వివరించి, దేశంలో అవయవ దాన ఉద్యమానికి మరింత ఊతం ఇచ్చారు.

NSD

**CJI -RAIPUR**

భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నిన్న రాయపూర్ లోని హిదాయతుల్లా జాతీయ న్యాయ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి మాట్లాడుతూ... న్యాయవృత్తిలో సుదీర్ఘమైన , విజయవంతమైన ఉద్యోగ జీవితానికి సహకారం, సహనం రెండు ముఖ్యమైన స్తంభాలని అన్నారు. న్యాయ రంగం ఒక చిన్న పరుగు పందెం కాదని , సుదూర పరుగు పందెం అని ఆయన వ్యాఖ్యానించారు. ఇక్కడ ఒక వ్యక్తి విలువ కాలక్రమేణా అనుభవంతో పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా, 6 గురు విద్యార్థులకు PHD డిగ్రీలు, 88 మంది విద్యార్థులకు LLM డిగ్రీలు, 148 మంది విద్యార్థులకు B.A LLB (ఆనర్స్) డిగ్రీలు ప్రదానం చేశారు.

NSD

**T20 WC CRICKET**

ఐసిసి పురుషుల టి 20 క్రికెట్ ప్రపంచ కప్‌లో భాగంగా నిన్న రాత్రి అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియంలో జరిగిన సూపర్ 8 మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా జట్టు భారత్ పై 76 పరుగుల తేడాతో విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్న దక్షిణాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 187 పరుగులు చేసింది. డేవిడ్ మిల్లర్ 35 బంతుల్లో 63 పరుగులు చేసి , ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ గా నిలిచా రు. ట్రిస్టన్ స్టబ్స్ 24 బంతుల్లో 44 పరుగులు చేశారు. లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారత్ 18.5 ఓవర్లలో 111 పరుగులకే ఆలౌట్ అయింది. శివమ్ దూబే 42 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచారు.

ఈరోజు, ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరిగే సూపర్ -8 గ్రూప్ 1 మ్యాచ్‌లో జింబాబ్వే - వెస్టిండీస్‌తో పోటీ పడుతుంది. ఈ మ్యాచ్ రాత్రి 7 గంటలకు ప్రారంభమవుతుంది.

NSD

**IMD WEATHER**

వచ్చే రెండు రోజుల పాటు ఒడిశా , అండమాన్ నికోబార్ దీవుల్లో ఉరుములు , మెరుపులతో కూడిన వర్షాలు, బలమైన గాలులు వీచే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఈరోజు ఛత్తీస్‌గఢ్ , తెలంగాణ, విదర్భ, అస్సాం, మేఘాలయ రాష్ట్రాల్లో ఉరుములు , మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. అదే విధంగా, తూర్పు మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్ ప్రాంతాల్లో కూడా ఇలాంటి పరిస్థితులే ఉండవచ్చని పేర్కొంది. మరోవైపు, వాయువ్య భారతదేశంలో రాబోయే 6 రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు మూడు నుండి నాలుగు డిగ్రీల సెల్సియస్ వరకు పెరిగే అవకాశం ఉందని కూడా ఆ శాఖ సూచించింది.

NSD

**FADNAVIS - PLANE CRASH**

గత నెలలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ మృతికి కారణమైన విమాన ప్రమాద ఘటనపై సిబిఐ దర్యాప్తుకు ఆదేశించాలని మహారాష్ట్ర ప్రభుత్వం కేంద్ర హోం మంత్రి అమిత్ షా కు విజ్ఞప్తి చేసింది. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ ముంబైలో నిన్న ఈ విషయాన్ని చెప్పారు. విమానా ప్రమాదంపై అన్ని సందేహాలను నివృత్తి చేయాలని మహాయుతి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఫడ్నవిస్ అన్నారు. విమాన ప్రమాదంపై సీబీఐ దర్యాప్తు కోరుతూ బీజేపీ మిత్రపక్షమైన NCP నుంచి తనకు లేఖ అందిందని , హోంమంత్రి అమిత్ షాతో మాట్లాడానని ముఖ్యమంత్రి చెప్పారు. DGCA, రాష్ట్ర CID దర్యాప్తులతో పాటు, సీబీఐ దర్యాప్తు ఉంటుందని ఫడ్నవీస్ తెలిపారు.

NSD

**SHUKLA MP-I 23.02.2026**

**PM MODI - NETANYAHU**

Prime Minister Narendra Modi has said that India deeply values its enduring friendship with Israel, built on trust, innovation, and a shared commitment to peace and progress. In response to a social media post by Israeli Prime Minister Benjamin Netanyahu, Mr. Modi said he agrees with him about the strong bond between India and Israel, as well as the diverse nature of bilateral relations between the two countries. Mr. Modi added that he is looking forward to discussions between the two sides during his upcoming visit to Israel. In a social media post, the Israeli Prime Minister said the bond between Israel and India is a powerful alliance between two global leaders. He added that both countries are partners in innovation, security, and a shared strategic vision. Prime Minister Netanyahu also said, together the two sides are building an axis of nations committed to stability and progress. From AI to regional cooperation, the partnership between the two nations continues to reach new heights, he added.

**CB/ANAND/SAMARTH/0345**

**TRIPTI DP-I 22.02.2026**

**REV. EVE PM-MEERUT**

Prime Minister Narendra Modi flagged off Meerut Metro and Namo Bharat Train at Shatabdi Nagar Namo Bharat Station in Meerut, Uttar Pradesh this afternoon. Mr Modi also undertook Metro Ride till Meerut South Station and interacted with students and passengers. The Prime Minister dedicated to the Nation entire 82 Km Delhi-Meerut Namo Bharat Corridor and inaugurated the remaining sections of India’s first Namo Bharat Regional Rapid Transit System (RRTS).

With a design speed of 180 km per hour, Namo Bharat is India’s first Regional Rapid Transit System connecting major urban centres such as Sahibabad, Ghaziabad, Modinagar and Meerut with Delhi at a faster pace.

The Prime Minister also flagged off Meerut Metro services between Meerut South and Modipuram, operating on the same infrastructure as Namo Bharat, in a first-of-its-kind initiative in the country. Meerut Metro is India’s fastest metro system with maximum operational speed of around 120 kilometers per hour. It covers the entire stretch in just 30 minutes.

Later, Prime Minister Modi also inaugurated and dedicated to the nation various development projects worth around 12,930 crore rupees in

Meerut. Addressing the gathering, Prime Minister Modi said the projects launched today will give thrust to Viksit Uttar Pradesh, and Viksit Bharat. He stressed that, today's programme highlights the work culture of BJP's double engine growth. He added that his government remains committed to completing all projects in a time-bound manner.

Recalling his special bond with Meerut, the Prime Minister noted that his national election campaigns in 2014, 2019, and 2024 all began from this revolutionary land. He thanked the farmers, artisans, and entrepreneurs of the region for their consistent blessings. The Prime Minister noted that before 2014, metro services reached only 5 cities, but now metros are running in more than 25 cities, making India the third-largest network in the world.

**( Byte- Narendra Modi)**

Describing Uttar Pradesh as a land of labour and creation, the Prime Minister said that the state's farmers and artisans are successfully realizing the mantra of heritage and development. He noted that as India's global strength grows, the developed nations are eager to sign trade agreements to tap into India's youth power. He highlighted that today, the world views India as a powerhouse capable of solving 21st-century challenges.

**( Byte- Narendra Modi)**

Prime Minister Modi said that Uttar Pradesh is being transformed into a manufacturing hub, and recently the foundation for the State's first semiconductor factory was laid. He emphasised that a developed Uttar Pradesh is essential for a developed India.

Prime Minister Narendra Modi also criticized the Congress for the portest by its youth wing at the India AI Impact Summit 2026. He said, on one hand, the countrymen are working day and night to make India developed, but there are some political parties within the country that are unable to digest India's success. Mr Modi said that today, the entire country is condemning the Congress party for this act, but unfortunately instead of feeling ashamed, the leaders of such an old party brazenly boast. The Prime Minister said, Congress has become a burden to the country. He also thanked the allies of Congress party saying that they have shown the courage to strongly criticize the Congress for such act.

**( Byte- Narendra Modi)**

Speaking on the occasion, Uttar Pradesh Chief Minister Yogi Adityanath said the projects launched today will greatly benefit the people of the state.

**(S/B UP CHIEF MINISTER)**

**<><><>ANUPAM/SUPARNA/ANAND 1944**

**SHUKLA MP-I 23.02.2026**

**RAJAJI UTSAV**

Rajaji Utsav will be celebrated at Rashtrapati Bhavan in New Delhi today. In his Mann ki Baat programme, Prime Minister Narendra Modi said that a statue of C. Rajagopalachari, the first Indian Governor-General of independent India, will replace the statue of British architect Edwin Lutyens in the Central Courtyard of Rashtrapati Bhavan. Mr. Modi hailed C. Rajagopalachari as one of the leaders who viewed power not as a position, but as a form of service. He said it was unfortunate that even after Independence, statues of British administrators were allowed to remain in Rashtrapati Bhavan, while those of India’s greatest sons were denied space. An exhibition on C. Rajagopalachari will also be held during Rajaji Utsav from 24th of February to 1st of March.

**CB/SUPARNA/0456**

**TRIPTI : MEENU EP-I 22-02-2026**

**CJI -RAIPUR**

The Chief Justice of India, Surya Kant, attended the convocation ceremony of Hidayatullah National Law University in Raipur as the chief guest today.

Addressing the gathering, the Chief Justice said that “cooperation” and “patience” are the two most important pillars for a long and successful career in the legal profession. He remarked that the field of law is not a short sprint but a long-distance race, where an individual’s value increases with experience over time.

On the occasion, six students were awarded Ph.D. degrees, eighty-eight students received LL.M. degrees, and one hundred and forty-eight students were conferred B.A. LL.B. (Honours) degrees. For academic

excellence, thirty-six medals were presented to ten undergraduate and three postgraduate students.

Judges of the Supreme Court, P. S. Narasimha and Prashant Kumar Mishra, Chief Justice of the Chhattisgarh High Court Ramesh Sinha, State Tribal Welfare Minister Ramvichar Netam, and Law Minister Gajendra Yadav were also present at the ceremony.

Chief Justice Justice Surya Kant also visited the country's first digital museum established at the Adivasi Research and Training Institute in Raipur. Praising the museum, he said that every citizen of the country should be familiar with tribal history and culture.

**Vikalp**

**Shukla/RAIPUR/MAIL/1940**

**SHUKLA MP-I 23.02.2026**

**FADNAVIS - PLANE CRASH**

Maharashtra government has requested Union Home Minister Amit Shah to order a CBI investigation into the plane crash that killed Deputy CM Ajit Pawar last month. This was stated by Chief Minister Devendra Fadnavis in Mumbai yesterday. Addressing a press conference, Mr Fadnavis said, Mahayuti government will ensure that all doubts regarding the plane crash are cleared. Chief Minister said, he has received a letter from NCP, an ally of BJP, seeking a CBI probe into the air crash and spoke with Home Minister Amit Shah. Along with investigations by DGCA and state CID, there will be a probe by the CBI, he said.

Ajit Pawar and four others onboard a chartered plane were killed when it crashed while attempting to land near Baramati in Pune district on January 28.

Mr Fadnavis said DGCA is conducting an audit of the VSR Company and all its logbooks are being checked. Deputy CM Sunetra Pawar, who was also present at the press conference, said that they have requested a CBI probe into the air crash and the chief minister has assured a thorough investigation.

**PTI/0521**

**TRIPTI::MEENU EP-I 22-02-2026**

**SCINDIA-GDS ANDHRA**

Union Minister for Communications Jyotiraditya Scindia described Gramin Dak Sevaks (GDS) as the backbone of rural India, praising their dedication in ensuring last-mile connectivity across the country's 6.3 lakh villages. Addressing the Gramin Dak Sevak Sammelan in Guntur, Andhra Pradesh, the Union Minister for Communications said GDS personnel serve the nation in scorching heat, heavy rains, cyclones and even the snow-bound regions of Kashmir. He termed them "one of the most shining jewels of Mother India," comparing their role to the flow of blood in the human body that sustains life.

**(S/B- GDS)**

Mr. Scindia said nearly three lakh GDS workers are currently serving across the country and have become a vital link between the government and citizens. Noting the deep trust rural communities place in them, he said people regard Gramin Dak Sevaks and village revenue assistants as next only to their families, given their close connection with every household. Highlighting their contribution to financial inclusion, the Union Minister said, their efforts have enabled India Post to open 38 crore postal accounts, mobilising a corpus of 22 lakh crore rupees. He added that small savings schemes such as the Sukanya Samriddhi Yojana have further strengthened outreach in rural areas.

**<>Allu Murali, Vijayawada, MAIL, 1913**

**SHUKLA MP-I 23.02.2026**

**IMD-WEATHER**

The India Meteorological Department, IMD, has forecast thunderstorm, lightning and gusty winds over Odisha and Andaman and Nicobar Islands for the next two days. The Met Department has also predicted thunderstorm and lightning over Chhattisgarh, Telangana, Vidarbha, Assam, and Meghalaya today. Similar conditions is likely over East Madhya Pradesh and Gangetic West Bengal for the day. Meanwhile, Northwest India is expected to experience a rise in maximum temperature by three to four degrees Celsius during the next six days.

**RISHU/0631**